క్లుప్తంగా

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన ఎంపీపీ, జెడ్పీటీసీ



తాళ్లూరు (ముండ్లమూరు): తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిలు సోమవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభ సభ్యుడిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా కలిసి అభినందనలు తెలిపారు. వైవీ సుబ్బారెడ్డిని కలిసిన వారిలో బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి, దర్శి మండల నాయకులు గంగిరెడ్డిపాలెం యలమంద ఉన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

పెద్దారవీడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఏపీఎం పాలపర్తి శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు,పార్టీనాయకులుహాజరు కావాలని కోరారు.

5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కురిచేడు: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.ఆరోనుబాబు తెలిపారు. ఈ నెల 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష మార్చి నెలలో 10వ తేదీన నిర్వహిస్తారన్నారు. స్థానిక పాఠశాలలో 80 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

కంభం: విద్యుత్ విజిలెన్స్ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ఈ ఎం.అల్ఫ్రాన్స్, ఈఈ కె. వెంకటేశ్వర్లు, డీపీఈ పీవీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 42 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించి అక్రమంగా విద్యుత్ వాడుతున్న 7 మందికి రూ.1.65 లక్షలు, మీటరు లేకుండా కరెంటు వాడుతున్న 22 మందికి రూ.82500 అపరాధ రుసుం విధించారు. లోడు తక్కువగా ఉండి ఎక్కువ లోడు వినియోగిస్తున్న 56 మందికి రూ.1.66 లక్షలు అదనపు లోడు రుసుం విధించారు. అక్రమ విద్యుత్ వాడకంపై 1912కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

గిద్దలూరు తహసీల్దార్‌గా సిద్ధార్థ్

గిద్దలూరు రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌గా జి.సిద్ధార్థ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ డి.సీతారామయ్యను బాపట్ల జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంటూరు జిల్లా పత్తిపాడు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సిద్ధార్థ్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఎలక్షన్ డీటీ భారతీబాయ్, వీఆర్‌ఓల సంఘ జిల్లా అధ్యక్షుడు వైపీ రంగయ్య, వీఆర్‌ఓలు కలిసి అభినందించారు.

ధనలక్ష్మికి యూనివర్శిటీ మొదటి ర్యాంకు



ధనలక్ష్మిని సన్మానిస్తున్న మధుసూధన్

మార్కాపురం టౌన్: ఆంధ్రకేసరీ విశ్వవిద్యాలయం సోమవారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో మార్కాపురంలోని సాధనా డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ అప్లికేషన్స్ మొదటి సంవత్సరం చదువుతున్న ఈపూరి ధనలక్ష్మి విశ్వవిద్యాలయం స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.మధుసూదన్ తెలిపారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ధనలక్ష్మిని డైరెక్టర్లు జివిఎల్ రమేష్‌బాబు, రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వీఆర్‌కె ప్రసాద్, డాక్టర్ వెన్న కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ ఘనంగా సన్మానించారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ కళాయాత్ర ప్రదర్శన

పొదిలి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సైన్సు కళాయాత్ర రాష్ట్ర స్థాయి ప్రదర్శన సోమవారం రాత్రి నిర్వహించారు. 30 మంది కళాకారుల బృందం రాష్ట్రమంతా పర్యటిస్తూ, సైన్సు అవగాహన గేయాలు ఆలపిస్తూ ప్రజలను జాగృతం చేస్తున్నారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి జి.మురళీధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.మాలకొండారెడ్డి, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జి.గురుస్వామి, ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్, దేవప్రసాద్, బాల వెంకటేశ్వర్లు, రామన్(మెజీషియన్), సీఐటీయూ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గారపెంట గిరిజనులకు పట్టాలు ఇప్పిస్తా

- నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



గారపెంట చెంచులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: గారపెంట గిరిజనులు గృహాలు నిర్మించుకునేందుకు నివేశన స్థలాలు ఇప్పిస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పుల్లలచెరువు మండలం గారపెంటకు చెందిన చెంచులు స్థానిక తాటిపర్తి క్యాంప్ కార్యాలయానికి చేరుకొని తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాము గృహాలు నిర్మించుకునేందుకు అటవీ శాఖ అధికారులు అభ్యంతరం తెలుపుతున్నారని, ఆర్డీటీ, పీఎం జన్‌మన్ పథకం కింద గృహాలు మంజూరయ్యాయని, తహసీల్దార్ పొజిషన్ సర్టిఫికెట్లు కూడా ఇచ్చారని, దీంతో తాముంటున్న గుడిసెలను తొలగించుకొని ఇంటి నిర్మాణ పనులు చేపట్టామని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీటీ సంస్థ 95, పీఎం జన్‌మన్ పథకం కింద 45 ప్రకారం గృహాలు నిర్మించటానికి సిద్ధమయ్యారని, అందుకు వారు మెటీరియల్ కూడా సరఫరా చేశారని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు ఇంటి నిర్మాణాలు నిలిపి వేయడంతో తాము చెట్లకింద నివాసం ఉంటున్నామని, గృహ నిర్మాణాల కోసం తెచ్చుకున్న సిమెంట్ గడ్డ కడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ అటవీ హక్కుల చట్టాన్ని అమలు పరిచారని, ఆ చట్టం కింద ఐటీడీఏ 120 గృహాలు నిర్మించారని, ఆ తరువాత మరో 60 గృహాల నిర్మాణం జరిగిందని, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదని వారు తెలిపారు. వెంటనే చర్యలు తీసుకొని గృహ నిర్మాణాలకు అటవీ అధికారులు అడ్డు రాకుండ చూడాలని కోరారు. స్పందించిన తాటిపత్రి చంద్రశేఖర్ గారపెంటకు వెళ్లారు. అక్కడి పరిస్థితులను సమీక్షించి చెంచులతో సమావేశమయ్యారు. గిరిజనులు పడుతున్న ఇబ్బందుల గురించి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వివరించడం జరిగిందన్నారు. గారపెంట చెంచులు ఎదుర్కొంటున్న సమస్యను కలెక్టర్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. అవసరమనుకుంటే రెండు రోజుల్లో కలెక్టర్‌ను గారపెంటకు పిలుచుకుని వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. గృహ నిర్మాణాల కోసం తీసుకొని వచ్చిన మెటీరియల్ గురించి ఆలోచించవద్దని, చెడిపోయిన సిమెంట్‌కు అయ్యే ఖర్చును తాను భరాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తామందరికి ప్రభుత్వ పరంగా, తాను సొంతంగా సహాయ సహకారాలు అందిస్తానని తాటిపర్తి భరోసా ఇచ్చారు.

వాస్తవ రాజకీయానికి అద్దం పట్టేలా 'యాత్ర'



ఉడుములను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర నాయకులు

కొనకనమిట్ల: యాత్ర సినిమా నేటి వాస్తవ రాజకీయాలకు అద్దం పట్టేలా ఉందని, ప్రతి ఒక్కరూ చూడాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పొదిలి హరికృష్ణ థియేటర్‌లో యాత్ర సినిమాను ఉచితంగా చూసే అవకాశాన్ని ఉడుముల కల్పించారు. ఈ సందర్భంగా థియేటర్ వద్ద ఉడుములను ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, సీసీకేఆర్ శ్రీను, ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే సీఎం ధ్యేయం



చెక్కు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

- ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: మహిళల ఆర్థిక సాధికారతే సీఎం జగన్ అజెండా అని, అందులో భాగాంగానే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రం పుల్లలచెరువులో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైఎస్సార్ సీపీ 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను విముక్తులను చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. టీడీపీ నాయకుడు చంద్రబాబునాయుడు మహిళలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని విమర్శించారు. 2019 ముందు ఎన్నికలు సమీపిస్తుండడంతో పసుపు కుంకుమ ఆశ చూపించాడని, అప్పటికే మోసపోయిన మహిళలు ఎన్నికల్లో ఆయన్ను అడ్రసు లేకుండా చేశారని వ్యంగ్యంగా అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే జగనన్నను తిరిగి సీఎంగా చేసుకోవాలన్నారు. ఇంటి వద్దకే పరిపాలన తెచ్చిన ఘనత జగనన్నకే దక్కుతోందన్నారు. రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత దేశంలోని జగనన్నకు చెల్లుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 100 శాతం అమలు చేసి చూపించిన వ్యక్తి జగనన్న అని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు నమ్మేది, ఓటువేసేది జగనన్న కు మాత్రమే అంటూ ప్రజల హర్షధ్వానాల మధ్య అన్నారు.

త్వరలోనే నీటి బిల్లులు

నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నీటి ట్యాంకుల బిల్లులు త్వరలో అందజేస్తామని తాటిపర్తి చెప్పారు. ఇటీవల సీఎం వ్యక్తిగత కార్యదర్శి భరత్ గుప్తాతో మాట్లాడినట్లు తెలిపారు. తన నియోజకవర్గంలో నీటి సమస్య ఉండకూడదని, 80 గ్రామాల సర్పంచ్‌లు వచ్చి తనతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని, అవసరమైతే తన సొంత డబ్బుతో నీటి సమస్యను తీరుస్తానని చెప్పారు. పశ్చిమ ప్రాంత ఆశాకిరణమైన వెలుగొండ ప్రాజెక్టును త్వరలోనే సీఎం జగనన్న జాతికి అంకితం చేసి ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వైఎస్సాఆర్ ఆసరా చెక్కును పుల్లలచెరువు మండలంలోని 425 గ్రూపులకు 2 కోట్ల 4 లక్షల చెక్కును గ్రూపు సభ్యులకు చంద్రశేఖర్ అందచేశారు. ఎంపీపీ వెంకటయ్య, వైఎస్సార్ సీపీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, కె. రమణారెడ్డి, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యరాయణరెడ్డి, ఆవుల రవణారెడ్డి, డిష్ వెంకటరెడ్డి, రవణారెడ్డి, బాలునాయక్, ఓబులేసు, ఏఎంసీ డైరెక్టర్ గంగరాజు, పీఏసీఎస్ చైర్మన్ గాలిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బాజీ, పీడీసీసీ మాజీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఏపీసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండలయూత్ అధ్యక్షుడు పంది నాగేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

26న వాయిదా పరీక్షలు

గిద్దలూరు రూరల్ : సెయింట్ పాల్స్ విద్యా సంస్థల్లో వివిధ క్యాటగిరిల్లో పోస్టుల నియామకం కోసం ఈ నెల 12, 13 నిర్వహించాల్సిన పరీక్షలు అనివార్య కారణాలతో వాయిదా వేశామని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ఆశీర్వాదం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన పరీక్షల్లో ఎస్‌జీటీ పరీక్ష ఈ నెల 26న, వివిధ క్యాటగిరీల పరీక్షలు ఈ నెల 27న నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు సదరు పరీక్ష అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు తమ వెంట తీసుకు రావాలని తెలిపారు.

ఎన్‌సీసీతో విద్యార్థులకు క్రమశిక్షణ

దొనకొండ: ఎన్‌సీసీతో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి నైపుణ్యం పెంపొందించుకోవచ్చని 34 ఆంధ్రా బెటాలియన్ ఒంగోలు కమాండింగ్ అధికారి కె.సత్యనారాయణ తెలిపారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ యూనిట్ ఇనాగ్యురేషన్ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యనారాయణ, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి హాజరయ్యారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌సీసీ యూనిట్ దొనకొండకు పాఠశాలకు మంజూరు చేశారని, ఈ అవకాశాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ ఉషామురళి మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులు మంచి ప్రేరణ కలిగి ఉండాలని, దేశ సేవలో పాల్గొనాలని, నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లో చేరి దేశానికి సేవలందించాలన్నారు. అనంతరం ఎన్‌సీసీ యూనిట్‌ను వారు ప్రారంభించారు. కమాండర్ సత్యనారాయణను సన్మానించారు. ఎంఈఓలు ఎస్.సాంబశివరావు, షేక్ అమీర్, హెచ్ఎం ఎం.సుధాకర్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ ఏడుకొండలు

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు పంచాయతీ నాయుడుపేట గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం జెడ్పీటీసీ సభ్యులు అక్కిదాసరి ఏడుకొండలు, గ్రామ ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనేటిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాతిరెడ్డి చినవెంకటరెడ్డి సహకారంతో గడప గపడకు మన ప్రభుత్వం సమయంలో రూ.10 లక్షలు మంజూరు చేశారని, గ్రామంలోని పడమటి బజారులో సిమెంటు రోడ్డు పూర్తి చేస్తున్నామన్నారు. మరో రూ.18 లక్షలతో గొట్లగట్టు ఎస్సీ కాలనీ, పెదగురవయ్య బజారులో సిమెంటు రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా మెటల్ రోడ్డుగా ఉన్న దారిని సిమెంటు రోడ్డుగా అభివృద్ధి చేస్తుండటంతో వెంకటకొండయ్య, యోగిరెడ్డి బజారు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటపాటి వెంకటకొండయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యశ్వంత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులు

బేస్తవారిపేట: స్థానిక జంక్షన్‌లోని యశ్వంత్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. సంప్రదాయ వంటలు, పోషకాహార విలువలతో కూడిన వంటలు, స్వీట్స్ తయారు చేసి విద్యార్థులు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు వంటలను రుచి చూసి విద్యార్థులను అభినందించారు. ఉత్తమ వంటలకు బహుమతులు పంపిణీ చేశారు.

ఎన్‌సీసీ విద్యార్థికి సన్మానం

కంభం: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న నల్లబోతుల భరత్‌కుమార్ అనే ఎన్‌సీసీ విద్యార్థి జనవరి 26న ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవం కవాతులో పాల్గొని వచ్చాడు. కళాశాల యాజమాన్యం ఆ విద్యార్థిని సోమవారం ఘనంగా సన్మానించింది. కరస్పాండెంట్ గోళ్ల సుబ్బరత్నం, ప్రిన్సిపాల్ రాము, వెంకటరెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ ప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు బొద్దికూరపాడు విద్యార్థులు



జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీఈటీ

తాళ్లూరు(ముండ్లమూరు): జాతీయ స్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు తాళ్లూరు మండలంలోని బొద్దికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సంగన రవిప్రసాద్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన వెన్నపూస ఓంకార్‌మహేశ్వరరెడ్డి, వెదురూరి తులసి హర్షిణిలు గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం సుబ్బారావు , వ్యాయామ ఉపాధ్యాయుడు సంగన రవిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ మందా శాంసన్, ఎంపీటీసీ కొప్పుల బాలకోటయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు పులి ప్రసాదరెడ్డి, పాఠశాల చైర్మన్ వై కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఎంపీఈఓకు తీవ్ర గాయాలు

బేస్తవారిపేట: రోడ్డు ప్రమాదంలో ఎంపీఈఓ డి.నాయబ్‌రసూల్‌కు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం జరిగింది. గలిజేరుగుళ్ల ఆర్‌బీకేలో పనిచేస్తున్న ఎంపీఈఓ నాయబ్‌రసూల్ మోటార్ సైకిల్‌పై బేస్తవారిపేట వెళ్తున్నాడు. మార్గంమధ్యలో పిటికాయగుళ్ల సమీపంలో మూలమలుపులో ఎదురుగా మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో నాయబ్‌రసూల్ ఎడమ చెయ్యి విరిగింది, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు మార్కాపురంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తీసుకెళ్లారు. గిద్దలూరు వ్యవసాయశాఖ ఏడీఏ బాలాజీనాయక్, ఏఓలు మహబూబ్‌బాషా, రఫీ, జక్కం మెర్సీలు క్షతగాత్రుడిని పరామర్శించారు.

దాతల సహకారంతో చదువులో రాణించాలి



చదువులో ప్రతిభ చాటిన విద్యార్థులతో దాతలు

కొనకనమిట్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న మౌలిక వసతులతోపాటు దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి ఆకాంక్షించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు గుత్తా శ్రీనివాసులు, గుత్తా జయ ప్రకాష్ సోమవారం మెరిట్ విద్యార్థులకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతూ.. ఏటా 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు చినమనగుండం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు గుత్తా శ్రీనివాసులు, గుత్తా జయ ప్రకాష్ తమ తండ్రి వెలుగొండ్రాయుడు సూచన మేరకు పాఠశాల అభివృద్ధికి ఏటా సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది తమ పాఠశాల విద్యార్థులు 10వ తరగతిలో మంచి మెరిట్‌తోపాటు ట్రిపుల్ ఐటీ సీటు సాధించారని చెప్పారు. అనంతరం దాతలను సన్మానించారు.



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

పేదల పార్టీ వైఎస్సార్ సీపీ

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి (కురిచేడు): పేదల అభివృద్ధే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని దర్శి ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మన ఊరికి మన శివన్న కార్యక్రమలో భాగంగా సోమవారం రాత్రి మండలంలోని శివరాజనగర్‌లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఆయనకు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్ని కష్టాలైనా ఎదురొడ్డి నిలబడ్డ ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు కరోనా కష్టకాలంలో కూడా వెనకడుగు వేయకుండా సకాలంలో అమలు చేసిన ఘతన వైఎస్ జగన్‌మోహన రెడ్డిదేనన్నారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చి అక్కచెల్లెమ్మలతో పాటు రైతులను కూడా వెన్నుపోటు పొడిచిన వెన్నుపోటు వీరుడు చంద్రబాబు మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోమారు వస్తున్నారన్నారు. గతంలో రైతుల రుణమాఫీ, పసుపు కుంకుమ, మహిళా రుణాల రద్దు పేరుతో మోసం చేసిన బాబును ప్రజలు గుర్తు పెట్టుకొని మళ్లీ మోసపోవద్దని కోరారు. మాజీ ఎంపీటీసీ టి.సుబ్బారెడ్డి, బ్రహ్మయ్య, శ్రీనివాసగౌడ్, తస్నీరు అంకమ్మ, ఏడుకొండలు, రామకృష్ణ, సుబ్బారావు, సౌజన్య, మౌనీషా, రాజ్యలక్ష్మి, భాగ్యం, కరిముల్లా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనరు దేవ ప్రసాద్, నెడ్‌క్యాప్ డైరెక్టర్ టి. తిరుపతిరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కపురం శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు వి.చెన్నారెడ్డి, ఎదురు కోటిరెడ్డి, లాజర్, సురేష్, మాజీ మండలాధ్యక్షుడు ఇత్తడి దేవదానం, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు మోహన్‌రెడ్డి, బాబు, మోహన్‌బాబు, కొడవటి జాన్, ఆర్.భాస్కర్, దొనకొండ మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, తాళ్లూరు మండల మాజీ కన్వీనరు పోశం మధుసూదనరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, కేసరి రాంభూపాల్‌రెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అన్నాను కలిసిన వైఎస్సార్ సీపీ నేతలు



ఎమ్మెల్యే అన్నా రాంబాబును సన్మానిస్తున్న బాలమురళీకృష్ణ, కేశవరావు, హరిహరరావు

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా నియమితులైన గిద్దలూరు ప్రస్తుత ఎమ్మెల్యే అన్నా రాంబాబును సోమవారం మార్కాపురంలోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలిశారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కేశవరావు, సాయిబాబా మందిర కార్యదర్శి గోపాలుని హరిహరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్, పలువురు కౌన్సిలర్లు కలిసి సన్మానించారు. కాగా చెన్నకేశవస్వామి రాజగోపురాల నిర్మాణ పనుల గురించి కేశవరావు ఎమ్మెల్యే అన్నాకు వివరించారు.

కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును సోమవారం కొనకనమిట్ల ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలు అన్నా, కేపీతో కొనకనమిట్ల ఎంపీపీ, జెడ్పీటీసీ

నేను సైతం..జగనన్న కోసం!

ముండ్లమూరు: జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో రామిరెడ్డి అమరనాథ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ జెండా రంగుల ద్విచక్ర వాహనంపై నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నాడు. అందులో భాగంగా సోమవారం దర్శి నియోజకవర్గ పరిధిలోని తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి మండలాల్లో ప్రచారం చేశారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన రామిరెడ్డి అమరనాథ్‌రెడ్డికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రాణం. విశాఖ శివారులో దువ్వాడ ఫార్మా సిటీకి చెందిన లీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌లో 11 ఏళ్లుగా క్వాలిటీ విభాగంలో రూ.40 వేల జీతంతో పని చేస్తున్నాడు. అతను గాజువాకలో నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం ఎన్నికలు వస్తుండగా ఉద్యోగాన్ని వదిలి జగనన్న కోసం ప్రచార బాట పట్టారు. గత నెల 27న సంగివలసలో జరిగిన సిద్ధం సభకు వెళ్లారు. అనంతరం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో తను ఏర్పాటు చేసుకున్న ప్రచార వాహనంతో ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నాడు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో తన హెల్మెట్, ద్విచక్ర వాహనానికి పది వేల ఖర్చుతో వైఎస్సార్ సీపీ రంగులతో స్టిక్కరింగ్ వేయించుకున్నాడు. ద్విచక్ర వాహనానికి చిన్న మైక్ ఏర్పాటు చేసుకొని రహదారి వెంట ప్రచారం నిర్వహిస్తున్నాడు. తన భార్య మనోజ్ఞ, ఏడాది పాప నివేదితారెడ్డిని గుంటూరులోని తన అత్తగారింట్లో వదిలి పెట్టి ప్రచార బాట పట్టాడు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయ్యేంత వరకు ప్రచారం చేస్తానని తెలిపారు.



దర్శిలో దుకాణదారులతో అమరనాథ్‌రెడ్డి

జనరల్ నోటీస్

ప్రకాశం జిల్లా, అర్ధవీడు మండలం, బోగోలు గ్రామ నివాసి అయిన భూమోజి బాదుల్లాచారి కుమారుడు భూమోజి నారాయణాచారి అను వారు మాకు ఇచ్చిన వివరముల మేరకు ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు దాఖలా ఆస్తిని **మేడిద వెంకటేశ్వర్లు భార్య వెంకట రాజేశ్వరీ** రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు **నెం.4040/2023** ద్వారా మా క్లయింటుకు విక్రయించినారు. అయితే సదరు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన **(1)** పఠాన్ మహమ్మద్ గౌస్ ఖాన్ **(2)** పఠాన్ అబ్దుల్ ఖానేలు: **(1)** దుడ్డి రాజాక్రిష్ణ **(2)** వనపర్తి మల్లయ్యలకు విక్రయించిన రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు **నెం.2403/2009** మా క్లయింటు వద్ద పోయినది. సదరు విషయమున తెలుపుతూ **తేది: 28-01-2024**న కంభం పోలీస్‌స్టేషన్ వద్ద నుంచి నాన్ ట్రేసింగ్ సర్టిఫికేట్‌ను పొందియున్నారు. కావున ఎవరైనా సదరు లింకు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు **నెం.2403/2009**ను ఉపయోగించి ఏవైనా అగ్రిమెంట్లు, తనఖాలు, దస్తావేజులు వగైరాలు సృష్టించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. సదరు దస్తావేజు ఎవరికైనా **దొరికిన యెడల దిగువ అడ్రసులో** ఇవ్వగలరు. ప్రస్తుతం మా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై లోనుకు బ్యాంకు/ఎస్.బి.ఎఫ్.సి. నందు తీసుకొనుచున్నారు. కావున షెడ్యూలు ఆస్తిని గురించి గానీ, మా క్లయింటు హక్కుల గురించి గానీ, సదరు దస్తావేజు గురించి గానీ, మా క్లయింటు తీసుకొనబోవు లోను గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల **ఈ రోజు నుండి 7 రోజుల లోపు తమ అభ్యంతరములను** వ్రాత పూర్వకముగా తగు ఆధారములతో మాకు తెలుపగలరు. లేనియెడల ఎవరికీ ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు లోను తీసుకొనెదరు. తదుపరి వచ్చు అభ్యంతరములు మా క్లయింటును గానీ, బ్యాంకు/ ఎస్.బి.ఎఫ్.సి.ని గానీ బద్ధులచేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్.డి., కంభం సబ్.డి, కంభం మండలం, హజరత్‌గూడెం గ్రామ పంచాయితీకి చెందిన కాగితాలగూడెం గ్రామ యిలాకాలోని సర్వే నెం.**78/1లో** యం.**0-73** సెంట్లలోని ప్లాటు నెంబర్లు **123, 124లో 144.44** చ.గ.లు లేక **121.32** చ.మీల ఆస్తికి హద్దులు. **తూర్పు:** ప్లాటు నెంబర్లు **116, 115** – యీ దిశ 50 అడుగులు, **దక్షిణం:** రోడ్డు – యీ దిశ 26 అడుగులు, **పడమర:** రోడ్డు – యీ దిశ 50 అడుగులు, **ఉత్తరం:** ప్లాటు నెం.**122** – యీ దిశ 26 అడుగులు

ఈ హద్దులలోని **144.44** చదరపు గజములు లేక **121.32** చదరపు మీటర్ల స్థలమున్నూ, సదరు స్థలమునకు దక్షిణం, పడమర వైపున ఉన్న రోడ్ల గుండా రాకపోకల రస్తా యీజిమెంట్ హక్కులతో సహా...

ఒంగోలు
తేది. 12-02-2024

బొజ్జా సురేంద్ర చక్రవర్తి, కుమ్మరకుంట సుమతి
అడ్వకేట్స్, దేవుడు చెరువు, ఒంగోలు.
సెల్: 98484 40105.